జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు జిల్లా జట్ల ఎంపిక

ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 17 : వచ్చే ఏడాది గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అండర్-14, 16 విభాగాల్లో జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలబాలికల జిల్లా స్థాయి ఎంపికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ పరిశీలకుడు టి.శంభులింగం క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. 60 మీటర్లు, 600 మీటర్ల పరుగు పందెం, ట్రై అథ్లెన్, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హై జంప్‌లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించాలన్నారు. జిల్లా స్థాయి విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహుకరించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్, కోశాధికారి గోనురు శ్రీనివాస్, నక్కల సత్యనారాయణ, మాటూరి వినోద్, కబీరుద్దీన్, కృష్ణ, శోభ, యాదగిరి, సునీల్, మహేశ్, రాకేశ్, పవన్, సాయి కిరణ్, నవీన్, సాయి, గణేశ్, సతీశ్, దేవేందర్, అరుణ్, శివ, హరీశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అండర్-16 బాలుర విభాగంలో..

60 మీటర్ల పరుగు పందెంలో జి.వసంత్ కుమార్, జి.హరీశ్, కె.అనిల్‌కుమార్. 600 మీటర్ల పరుగు పందెంలో శ్రీనూనాయక్, ఎన్.నవీన్, కె.అనిల్‌కుమార్. లాంగ్ జంప్‌లో జి.వసంత్‌కుమార్, ఎల్.సురేశ్, ఎం.నవీన్. హైజంప్‌లో ఆర్.శ్రీరామ్, ఎం.సాయితేజ, ఎం.మనోజ్‌కుమార్. షాట్ పుట్‌లో అన్వేశ్, ఆర్.చందు, వి.శివ. జావెలిన్‌త్రోలో కె.శ్రీనూనాయక్, అన్వేశ్, వి.శివ ఎంపికయ్యారు.

అండర్-16 బాలికల విభాగంలో..

60 మీటర్ల పరుగు పందెంలో వి.వెన్నెల, పి.శిరీష, బి.వరలక్ష్మి. 600 మీటర్ల పరుగు పందెంలో వై.సంజన, వి.అంకిత, బి.లాస్య. లాంగ్ జంప్‌లో జె.శ్రావణి, వి.వెన్నెల, బి.వరలక్ష్మి, హైజంప్‌లో ఎన్.పూజ, పి.మనీషా, వి.కీర్తి. షాట్‌పుట్‌లో షణ్మిత, ఎం.జయశ్రీ, ఆర్.స్వాతి. జావెలిన్‌త్రోలో ఎస్.షణ్మిత, ఆర్.స్వాతి, జి.ఐశ్వర్య ఎంపికయ్యారు.

అండర్-14 బాలుర విభాగంలో..

60 మీటర్ల పరుగు పందెంలో ఎం.గణేశ్, రిత్విక్‌రెడ్డి, జి.కార్తీక్, 600 మీటర్ల పరుగు పందెంలో మరికొండ గణేశ్, జి.కార్తీక్, డి.ఉదయ్. లాంగ్‌జంప్‌లో ఎం.గణేశ్, కార్తీక్ రెడ్డి, కార్తీక్, హైజంప్‌లో పి.సిద్ధార్థ్, కె.విజ్ఞాన్, పవన్ కల్యాణ్, షాట్‌పుట్‌లో అక్షయ్, ప్రదీప్, యశ్వంత్ ఎంపికయారు.

అండర్-14 బాలికల విభాగంలో..

60 మీటర్ల పరుగు పందెంలో రాజేశ్వరి, సంజన, వైశాలి, 600 మీటర్ల పరుగు పందెంలో సంజన, శ్రావణి, షణ్ముఖప్రియ, లాంగ్‌జంప్‌లో రాజేశ్వరి, నవణీత, అక్షయ, షాట్‌పుట్‌లోమధుప్రియ, ఐశ్వర్య, దీపిక ఎంపికయ్యారు.

నేడు ఆత్మకూర్(ఎం)లో ప్రభుత్వ విప్ అయిలయ్య పర్యటన

ఆత్మకూరు(ఎం), డిసెంబర్17 : పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం మండల కేంద్రానికి రానున్నట్లు సర్పంచ్ జన్నాయికోడె నగేశ్ ఆదివారం తెలిపారు. మండల కేంద్రంలో ముదిరాజ్, రజక, పద్మశాలి సంఘాల భవనాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

బొమ్మలరామారం, డిసెంబర్17 : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన ఆదిత్య అండర్-14, ఆది అండర్-17 విభాగాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిట్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆదివారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు మహేశ్, కేదార్‌నాథ్, సీనయ్య, అనిల్‌కుమార్, రవిబాబు, అన్నపూర్ణ, శివప్రియ, సంగీత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి

దూసరి వీరయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

బొమ్మలరామరం, డిసెంబర్ 17 : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు దూసరి వీరయ్య ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆదివారం వారు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బాధితులకు ప్రభుత్వ విప్ పరామర్శ

మోటకొండూర్, డిసెంబర్ 17 : మండల కేంద్రానికి చెందిన ఎత్తరి దుర్గయ్య, గండికోట నర్సింహ ఇటీవల బావి తొవ్వకంలో గాయాలపాలయ్యారు. వారిని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదివారం వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్ద సిద్ధులు, బాల్ద రామకృష్ణ, వెంకటేశ్, గిర బోయిన మల్కయ్య, రేగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ

బోయ రాములు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 17 : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీని ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి సమక్షంలో ఎన్నికల పరిశీలకుడు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేడే రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బోయ రాములు, ప్రధాన కార్యదర్శి-బొల్లెద్దు కరుణాకర్, ఉపాధ్యక్షులుగా కట్ట మల్లయ్య, దున్న నగేశ్, మహిళా ఉపాధ్యక్షురాలుగా రాధిక, కార్యదర్శులుగా ఆరూరి ఎల్లయ్య, మంకాల లింగస్వామి, మహిళా కార్యదర్శిగా కవిత, కోశాధికారిగా దుబ్బాక యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ టీచర్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ చేసేందుకు అడ్డంకిగా ఉన్న మెమో 26559ను రద్దు చేస్తూ 342 జీఓను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రమోషన్‌కు సంబంధించి అడ్డంకిగా ఉన్న అడక్వాసి అనే పదాన్ని రద్దు చేస్తూ ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇటికాల రవీందర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సయ్య, రాష్ట్ర నాయకులు పాల్వాయి వెంకన్న, కట్ట మల్లయ్య, బండారు యాదయ్య, దర్శనం వెంకన్న, జనపాల కిషన్, దుబ్బాక యాదయ్య, మంకాల లింగస్వామి, దున్న నాగేశ్వర్, ఆరూరి ఎల్లయ్య, మంకాల కుమారస్వామి, రాజు, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777630

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు సంతోష్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకుడు సంతోష్

ఆలేరు రూరల్, డిసెంబర్17 : కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు పరిదె సంతోష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి గవర్నర్ ప్రసంగంలో లేకపోవడం బాధాకరమన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి రాబోయే 5 ఏండ్ల రూట్‌మ్యాప్‌ను ప్రకటించలేదన్నారు. ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడిన గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదన్నారు. సమావేశంలో నాయకులు గుర్రాల రమేశ్, మద్దెల నరేశ్, మామిడాల పరశురాములు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

యాదగిరిగుట్ట, డిసెంబర్17 : పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని 108 వాహనంలో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవించింది. ఈ సంఘటన యాదగిరిగుట్ట మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. అంబులెన్స్ ఈఎంటీ బత్తిని వెంకటేశ్, పైలట్ చిన్నకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాసాయిపేట గ్రామంలోని ఓ డెయిరీ ఫామ్‌లో బీహార్‌కు చెందిన అకుల్ తన భార్య సోని(26) కూలి చేస్తూ నివసిస్తున్నారు. ప్రస్తుతం 9 నెలల గర్భవతిగా ఉన్న సోని సాయంత్రం పురిటినొప్పులతో బాధపడుతుండగా 108కు ఫోన్ చేశాడు. అక్కడికి చేరుకున్న అంబులెన్స్ ఆమెను జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో మార్గమధ్యంలోనే డెలివరీ అయ్యి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నారు. వారిని యాదగిరిగుట్ట ఆస్పత్రిలో చేర్పించారు.